మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- కాలి నడకన
  మణుగూరు పట్టణంలో పర్యటన



కట్టువాగు బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరురూరల్: మణుగూరు మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. శనివారం ఆయన మున్సిపాలిటీలో ప్రధాన రహదారి, వీధుల వెంట కాలినడకన విస్తృతంగా పర్యటించారు. అందరినీ పలకరిస్తూ.. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం డివైడర్ల మధ్యలోని మొక్కలను, డ్రెయిన్లను, కట్టువాగు, మెట్టువాగు బ్రిడ్జిలను పరిశీలించారు. డివైడర్ల మధ్యలో పెరిగిన పిచ్చిమొక్కలను మున్సిపల్ వర్కర్లతో తొలగించి శుభ్రం చేయించారు. ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ నేతృత్వంలో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయని ఈన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హతకు మించి వైద్యం చేస్తే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి కృష్ణదీపక్ రెడ్డి

అశ్వారావుపేటరూరల్: గ్రామీణ వైద్యులు తమ అర్హతకు మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కృష్ణదీపక్ రెడ్డి హెచ్చరించారు. మండలంలోని వినాయకపురం పీహెచ్‌సీలో శనివారం వర్షాకాలం సీజన్ నేపథ్యంలో గ్రామీణ వైద్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనవసరంగా అధిక మోతాదు మందులను వాడొద్దని, ప్రజలను వైద్యం పేరుతో భయందోళన కలిగించవద్దన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు, హెచ్ఈఓ రాజు, సూపర్‌వైజర్ శ్రీనివాస్, గ్రామీణ వైద్యుల సంఘం బాధ్యులు డాక్టర్ జగదీష్, జె.కృష్ణ పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: గ్రామీణ వైద్యులు స్థాయికి మించి వైద్యం చేయకూడదని మండల వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక హెచ్చరించారు. మండల పరిధిలోని ఎర్రగుంట పీహెచ్‌సీలో శనివారం మండలంలోని ఆర్ఎంపీలు, పీఎంపీలు, ల్యాబ్ టెక్నిషియాలకు సీజనల్ వ్యాధులపై ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్ఎంపీలు, పీఎంపీలు రోగులకు ఇంజక్షన్లు వేయకూడదని, ఓపీ రిజిస్టర్‌ను మెయింటెన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఈఓ కృష్ణయ్య, హెచ్ఎస్ నాగేశ్వరరావు, హెచ్ఏ కోటేశ్వరరావు, రాందాస్, శంకర్, ఆర్ఎంపీలు, పీఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం



నూతన కమిటీ సభ్యులతో గవర్నర్

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలో శనివారం రోటరీ క్లబ్ భద్రాచలం నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షురాలుగా పచ్చిసీలం శ్రీమహాలక్ష్మి, కార్యదర్శిగా వి.రాజశేఖర్, కోశాధికారిగా ఎన్.విద్యాసాగర్లను రోటర్ డిస్ట్రిక్ట్-3150 గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. అధ్యక్షురాలిగా ఎన్నికైన తదుపరి శ్రీమహాలక్ష్మి, శంకర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోటరీ పూర్వ గవర్నర్లు మల్లాది వాసుదేవరావు, జె.అబ్రహాం, రమేష్ వంగల, పాకాల దుర్గాప్రసాద్ హాజరయ్యారు. కార్యక్రమంలో రోటరీ పాస్ట్ ప్రెసిడెంట్ మునికేశవ్, యశోద రాంబాబు, వీసం వసంతరావు, నాగేశ్వరరావు, జకరయ్య, రఫీ, సోమయ్య, ప్రభాకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఐటీసీ పీఎస్‌పీడీని విస్తరించాలి

బూర్గంపాడు: ఐటీసీ పీఎస్‌పీడీని మరింతగా విస్తరించి పారిశ్రామిక ప్రగతికి సంపూర్ణ సహకారమందించాలని జెన్‌కో అడిషనల్ ఎస్పీ ముత్యంరెడ్డి కోరారు. శనివారం ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్‌హెడ్ సిద్ధార్థ మొహంతిని శనివారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఐటీసీ విస్తరణతో భద్రాద్రి జిల్లాలో పారిశ్రామిక ప్రగతి మరింత ఊపందుకుంటుందన్నారు. వ్యవసాయంతో పాటుగా పరిశ్రమలు విస్తరిస్తే అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు యడమకంటి రోశిరెడ్డి, అడుసుమిల్లి జగదీష్ తదితరులు ఉన్నారు.



ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్‌హెడ్‌ను సన్మానిస్తున్న ముత్యంరెడ్డి, రోషిరెడ్డి

అధికారుల జులుం ఆపాలి

చంద్రుగొండ: పోడుదారులపై అధికారుల జులుం ఆపాలని జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి అన్నారు. చంద్రుగొండలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పోడుదారులైన గిరిజనులతో కలిసి మాట్లాడారు.

తిప్పనపల్లికిలో జంగ్‌సిపాయిలకు చెందిన భూములను గిరిజనులు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఆ భూముల విషయమై హైకోర్టులో కేసు నడుస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఆ భూములను ఓవైపు అటవీ అధికారులు లాక్కోవాలని చూస్తున్నారని, మరోవైపు పోలీసులు బాధిత గిరిజనులను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అసలైన పోడుదారులకు పట్టాలు పంపిణీ చేయాలని ఆయన కోరారు. సమావేశంలో నాయకులు నల్లమోతు రమణ, దారావత్ రామారావు, దారం గోవిందరెడ్డి, బొర్రా సురేష్, కోటేశ్వరరావు, మనోహర్ పాల్గొన్నారు.

ఆలయానికి రూ.10లక్షలు వితరణ

అశ్వాపురం: తమ సొంత ఊరైన మొండికుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీతారామ చంద్ర స్వామి ఆలయం నిర్మాణానికి ఎన్ఆర్ఐలు సత్యనారాయణరెడ్డి, అంజిరెడ్డి సోదరులు శనివారం రూ.10లక్షలు వితరణ చేశారు. సర్పంచ్ మద్రి మల్లారెడ్డితో ఫోన్‌లో మాట్లాడి.. నగదును ఆలయ నిర్మాణ కమిటీ బ్యాంక్ ఖాతాలో జమచేశారు. కాగా, ఆటా అధ్యక్షుడిగా పనిచేసిన సత్యనారాయణరెడ్డి.. గతంలో మొండికుంట గ్రామంలో తమ తండ్రి కందిమళ్ల రాఘవరెడ్డి జ్ఞాపకార్థం శ్మశానవాటికలో శివుడు, హరిశ్చంద్రుడు విగ్రహాలు, గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటు చేశారు. మల్లెలమడుగు జెడ్పీ స్కూల్‌లో వాటర్ ప్యూరిఫైర్ యంత్రం అందజేశారు.

సేవలు అభినందనీయం



కరకగూడెం: విద్యార్థులకు బ్యాగులు, సోలార్ లైట్లు పంపిణీ చేస్తున్న డీఎస్పీ

కరకగూడెం: ఏజెన్సీ ప్రాంతంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్ వారి సేవలు అభినందనీయమని మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు ప్రశంసించారు. శనివారం ఫౌండేషన్ సభ్యుడు, కరకగూడెం గ్రామీణ వైద్యుడు షేక్ సోందు పాషా ఆధ్వర్యంలో రేగళ్ల పాఠశాల ఆవరణలో విద్యార్థులకు, వలస ఆదివాసీ, అంగన్‌వాడీ చిన్నారులు సుమారు 150 మందికి డీఎస్పీ చేతుల మీదుగా స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, పలకలు, ఇతర డ్రాయింగ్ సామగ్రిని ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ విద్యార్థులకు సోలార్ లైట్లు పంపిణీ చేశారు. మావోయిస్టుల సమాచారం గురించి పోలీసులకు తెలిపే పోస్టర్లను గ్రామంలో ఆవిష్కరించారు. వేర్వేరు కార్యక్రమాల్లో ఏడూళ్ల బయ్యారం సీఐ రాజగోపాల్, కరకగూడెం ఎస్సై రాజరాం, స్థానిక సర్పంచ్ వసంతరావు, పాఠశాల హెచ్ఎం నర్సింహారాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

17న నిరసన దీక్ష

మణుగూరురూరల్: గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఈ నెల 17న నిర్వహించనున్న నిరసన దీక్షను జయప్రదం చేయాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వాసం వరలక్ష్మి పిలుపునిచ్చారు. గురుకులాల స్పెషల్ కాంపెయినింగ్‌లో భాగంగా శనివారం మణుగూరులోని మహాత్మాజ్యోతిబాపూలే బాలికల, బాలుర గురుకులాలు, టీటీడబ్ల్యూయూఆర్‌జేసీ బాలికల గురుకులాన్ని ఆమె సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గురుకులాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. యూటీఎఫ్ నాయకులు మీరాహుస్సేన్, కారం సీతారామయ్య, మేరెడ్డి ఇంద్రసేనారెడ్డి, తోట విజయలక్ష్మి, బి.వెంకన్న, నిట్ట రాంబాబు, గురుకులాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

22న ఆదివాసీ న్యాయవాదులకు శిక్షణ

భద్రాచలంఅర్బన్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని షెడ్యూల్డ్ ఏరియా, జిల్లాలలో ప్రాక్టీస్ చేస్తున్న ఆదివాసీ న్యాయవాదులకు ఈ నెల 22, 23 తేదీల్లో ఆదివాసీల చట్టపరమైన హక్కులు- విధి విధానాలపై న్యాయ శిక్షణా కార్యక్రమాన్ని ఐటీడీఏ కార్యాలయంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆదివాసీ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చీమల నరసింహారావు శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ శిక్షణలో పాల్గొనేందుకు ఆదివాసీ న్యాయవాదులకు ఆహ్వానిస్తున్నామని, న్యాయపరమైన సందేహాలను నివృత్తి చేసేందుకు ఇంటరాక్టింగ్ సెషన్లు నిర్వహించనున్నామని అధికారులు పేర్కొన్నారు.

అన్నీ వారికే సరికాదు

చంద్రుగొండ: రేషన్‌షాపులు వందకి వంద శాతం గిరిజనులకే పూర్తిగా కేటాయించడం సరికాదని ఏజెన్సీ దళితుల సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు నడ్డి రవికుమార్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీలో ఉన్న రేషన్‌షాపుల భర్తీకి తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి, ఏజెన్సీలో దళితులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

వేంకటేశ్వర కల్యాణం

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో కొలువుదీరిన బాలాజీ వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని శనివారం వైభవంగా జరిపించారు. స్వామి వారికి ఉదయం పంచామృత అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు ప్రసాదాచార్యులు స్వామి వారి కల్యాణాన్ని వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా జరిపించారు. భక్తులు స్వామి వారి కల్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కాంగ్రెస్‌తోనే న్యాయం

కరకగూడెం: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని ఆ పార్టీ పినపాక నియోజకవర్గ మహిళ నాయకురాలు, సమత్ భట్టుపల్లి సర్పంచ్ పోలేబోయిన శ్రీవాణి అన్నారు. ఈ మేరకు ఆమె శనివారం కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మండలంలోని అల్లెరుగూడెం గ్రామంలో విస్తృతంగా పర్యటించి వరంగల్ రైతు, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్లపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎన్నికలు ఎప్పుడొచ్చిన కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ నాయకుల సంబురాలు

మణుగూరురూరల్: ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటి కోచైర్మన్‌గా నియమించడం పట్ల పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పార్టీ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం పాయం క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శివాలయంలో పూజలు

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. శనిత్రయోదశి పురస్కరించుకుని పూజలు జరిపించారు. శనీశ్వర స్వామికి తైలాభిషేకం చేశారు. స్వామి వారిని తహసీల్దార్ భద్రకాళి దర్శించుకుని, పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండ ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

దేశానికే దిక్సూచిగా తెలంగాణ

ములకలపల్లి: కల్యాణలక్ష్మి, రైతుబీమా వంటి ఎన్నో ప్రజాసంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తెలంగాణా రాష్ట్రం.. దేశానికే దిక్సూచిలా మారిందని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు అన్నారు. 25 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే శనివారం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజాహిత కార్యక్రమాల కల్పనకు నిరంతరం శ్రమిస్తున్న సీఎం కేసీఆర్‌ను ఆదరించాలని కోరారు. స్థానిక సర్పంచ్ బీబినేని వీరభద్రం అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేష గిరిరావు, ఎంపీడీఓ బి.శ్రీను, ఎంపీఓ లక్ష్మయ్య, ఎంపీటీసీ శగనపాటి మెహరమణి, పువ్వాల మంగపతి, పుష్పాల చందర్‌రావు, పర్వతనేని అమర్‌నాథ్, పామర్తి వెంకటేశ్వరరావు, ఇనుగంటి రాము, పాలకుర్తి ప్రసాద్, బిక్కుమళ్ల సుధాకర్, కొండవీటి రాజారావు, శగనపాటి సీతారాములు, అడపా నాగేశ్వరరావు, పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.



దమ్మపేట: కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట: సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం.. దేశంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే మెచ్చానాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. 44 మంది లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ స్వామి, వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్ పాల్గొన్నారు.

దురదపాడులో ఆరోగ్య శిబిరం

అశ్వారావుపేటరూరల్: మండలంలోని దురదపాడు గిరిజన గ్రామంలో శనివారం వినాయకపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 28 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. స్థానిక ప్రజలకు పలు ఆరోగ్య నియమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఆరోగ్య సహాయకులు రవి, ఏఎన్ఎం చెల్లమ్మ, ఆశ కార్యకర్త సుభాని పాల్గొన్నారు.



శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

దేశ భవిష్యత్‌కు యువతే కీలకం

భద్రాచలంటౌన్: దేశ భవిష్యత్ నేటి యువతపైనే ఆధారపడి ఉందని భద్రాచలం ప్రభుత్వ కాలేజ్ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్ (ట్రైబల్ వెల్ఫేర్) కళాశాల ప్రిన్సిపాల్ లలితకుమారి, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ ప్రీతి అన్నారు. భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం, ఖమ్మం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్-2023 కార్యక్రమాన్ని వారు జ్యోతి వెలిగించి ప్రసంగించారు. భారత ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం, కవితా రచన, మొబైల్ ఫొటోగ్రఫీ, వక్తృత్వ పోటీలతో పాటు సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సింగార్వేల్ డెబిట్, సోంజిత్ భగత్, జిల్లా యువ అధికారి అన్వేష్, భానుచందర్, నారాయణ, ఆనంద్, ధనలక్ష్మి, పాపయ్య, నరేందర్, నరేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె



అశ్వారావుపేటరూరల్: పది అక్షరాల ఆకారంలో కూర్చొని నిరసన తెలుపుతున్న కార్మికులు

సాక్షినెట్‌వర్క్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. శనివారం సమ్మె పదో రోజుకు చేరింది. విభిన్న రీతుల్లో కార్మికుల తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు వారికి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు.

సర్క్యులర్ విడుదల చేయాలి

మణుగూరురూరల్: పదకొండవ వేతన ఒప్పందంలో భాగంగా సింగరేణి కార్మికులందరికీ ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ సర్క్యులర్‌ను యాజమాన్యం వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి వల్లూరి వెంకటరత్నం డిమాండ్ చేశారు. శనివారం పీవీకాలనీలో ఉన్న యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు టీవీఎంవీ ప్రసాద్, ఈశ్వర్‌రావు, రామ్మూర్తి, లక్ష్మణరావు, ప్రభాకర్‌రావు, పారుపల్లి, విల్సన్ రాజు, ముజఫర్, బిక్షపతి పాల్గొన్నారు.

పదోన్నతులపై హర్షం

మణుగూరురూరల్: కొత్తగూడెం రీజియన్ స్థాయిలో ఆరుగురు ఈపీ ఆపరేటర్లకు స్పెషల్ గ్రేడ్ పదోన్నతులు కల్పించడంపై మణుగూరు ఏరియా శనివారం వారు హర్షం వ్యక్తం చేశారు. స్పెషల్ గ్రేడ్ పదోన్నతి పొందిన ఆపరేటర్లు ఏరియా ఎస్ఓటు జీఎం ఈసం కృష్ణయ్యకు రిపోర్ట్ చేశారు. సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈపీ ఆపరేటర్లు ఎస్‌డి.నాసర్‌పాషా, ఆకారపు సమీంద్రాచారి, కొండా యాకయ్య, వత్సవాయి కృష్ణంరాజు, గోసిక కుమారస్వామి, కె బాబులాల్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మణుగూరురూరల్: మణుగూరు మున్సిపాలిటీ సుందరయ్యనగర్ ప్రాంతానికి చెందిన ఐనాల లింగమ్మ ఇటీవలే మరణించగా.. మండల మున్నూరు కాపు సంఘం నాయకులు శనివారం వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దశదిన కర్మల ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందజేశారు. అలాగే లయన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు 50 కేజీల బియ్యాన్ని వితరణగా అందజేశారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్, నాయకులు మాదాసు సాయిబాబా, పోట్ల ముత్తయ్య, బత్తిని రామచందర్, వనం సత్యనారాయణ, దాచేపల్లి శ్రీనివాస్, కర్ల వెంకన్న, మిర్యాల భాస్కర్, జెట్టి సీతారాములు, నాయుడు, పోట్ల శేఖర్ పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు..

అశ్వాపురం: మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి ముడిశెట్టి రఘు కాలేయం, కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకు గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రూ.15వేలు ఆర్థిక సహాయం రఘు తల్లి కుసుమకు మండలకేంద్రంలో ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. కుసుమ గౌతమీనగర్ కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ సొసైటీ స్కూల్‌లో ఆయగా పని చేస్తోంది. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కె.సోమయ్య, ఎం.ప్రదీప్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

చర్ల: గ్రంథాలయాలను విద్యార్థులు వినియోగించుకోవాలని దుమ్ముగూడెం ఎంపీటీసీ సభ్యురాలు కొర్సా చిలమ్మ పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పఠనోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అపక శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎస్ఎంసీ సభ్యులు షేక్ హుస్సేన్ మహ్మద్, సరిత, గ్రామపెద్దలు కొత్తూరి సీతారామారావు, ఉపాధ్యాయులు లక్ష్మణ్, బాలాజీ, సత్యనారాయణ, రామకృష్ణ, సత్యంబాబు, బాబూరావు, రజని, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర సమరయోధుడి వర్ధంతి సభ

చర్ల: ప్రముఖ స్వాతంత్య్ర సమరయోదుడు, సంఘ సంస్కర్త, తామ్రపత్ర అవార్డు గ్రహీత చింతలచెర్వు వెంకటాద్రి వర్ధంతి సభను శనివారం మండలంలోని రైస్‌పేట శైలజా విహార్‌లో గౌతమీ నవ్య సాహితీ అధ్యక్షుడు చింతూరి వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించారు. గ్రంథాలయ ఆవరణలో ఉన్న వెంకటాద్రి విగ్రహానికి ఆయన కుటుంబ సభ్యులతో పాటు పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో తహసీల్దార్ బి.భరణిబాబు, సీఐ అశోక్ మాట్లాడారు. సాతంత్ర్యోద్యమంలో అల్లూరి సీతారామరాజు విప్లవోద్యమం ద్వారా స్వాతంత్య్రం సాధిద్దామని వెంకటాద్రిని కోరగా.. దానిని సున్నితంగా తిరస్కరించిన గాంధేయ మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. వెంకటాద్రి ఆశయాలను ఆయన తనయుడు సీవీకే రావు ముందుకు తీసుకెళ్లారని, సీవీకేరావు తదనంతరం ఆయన కుమారులు హైకోర్టు అడ్వకేట్ సీవీ సతీష్, సీవీ రమణారావు మురళీ మనోహర్‌రావులు కొనసాగించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు.



వెంకటాద్రి వర్ధంతి సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ భరణిబాబు

అనంతరం రైస్‌పేట, లింగాపురం, గొంపల్లి తదితర గ్రామాలక చెందిన వృద్ధులకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సీఆర్‌పీఎఫ్ 81 బెటాలియన్ సెకెండ్ ఇన్ కమాండెంటట్ ఎల్లారుస్, చర్ల సర్పంచ్, ఉప సర్పంచ్‌లు కాపుల కృష్ణార్జునరావు, శివ, ఎంపీటీసీ సభ్యులు తాటి జ్యోతి, ముత్యాల స్వాతి, మడకం పద్మజ, కళావరలి అధ్యక్షుడు నీలినందుబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అవుల విజయభాస్కర్‌రెడ్డి, చీమకుర్తి వీరభద్రం, బండారు రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు తడికల లాలయ్య, దొడ్డి తాతారావు, బీజేపీ నాయకులు వీరబోగాచారి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అటవీభూముల్లోకి రావద్దు

చంద్రుగొండ: పోడుపేరిట అటవీ భూముల్లోకి రావద్దని రామవరం రేంజ్ అధికారిణి ఉమా హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తిప్పనపల్లితండాకు చెందిన గిరిజనులకు శనివారం అవగాహన కల్పించారు. రిజర్వ్ ఫారెస్టును నాశనం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. పాత పోడుభూములకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే పట్టాలు పంపిణీ చేసిన విషయం తెలిపారు. ఇకపై పోడు నరికితే కేసులు నమోదు చేస్తామన్నారు.

మార్ట్‌గేజ్‌కు అవకాశమివ్వాలి

అశ్వారావుపేటరూరల్: ధరణిలో మార్ట్‌గేజ్‌కు అవకాశం కల్పించాలని రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు కోరారు. ఈ మేరకు ఆయన శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ధరణి పోర్టల్‌లో షెడ్యూల్ ప్రాంతాల్లోని వ్యవసాయ భూములపై బ్యాంకు రుణాల కోసం మార్ట్‌గేజ్‌కు అవకాశం కల్పించాలని వినతి చేశారు. ధరణి పోర్టల్‌లో ఈ అప్షన్ లేకపోవడంతో జిల్లాలోని 23 షెడ్యూల్ మండలాల పరిధిలోని గిరిజన, గిరిజనేతర రైతాంగానికి బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వడం లేదని ఆయన మంత్రికి వివరించారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు.

సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

అశ్వారావుపేటరూరల్: సీపీఐ ఆధ్వర్యంలో శనివారం ధర్నా చేపట్టారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి, అనంతరం పేదలకు ఇంటి స్థలాలను కేటాయించాలని ధర్నా చేపట్టారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇంటి స్థలాలు లేక వందలాది మంది నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేస్తే పోలీసులతో కేసులు పెట్టించడం తగదని అన్నారు. నాయకులు సలీం, రఫీ, రామకృష్ణ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన కమటం శ్రీరాములు-లక్ష్మమ్మ దంపతుల మనవడు గోసుల ఉదయ్‌కిరణ్, స్రవంతి దంపతుల కూతురు లక్కి జన్మదినం సందర్భంగా శనివారం కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో సీతరాంపురం గ్రామంలోని మానవీయ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పాలు, పండ్లు, స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం ప్రధాన కార్యదర్శి కమటం వెంకటేశ్వరరావు, నెల్లిపాక పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమటం సురేష్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భద్రాచలంటౌన్: గురుకుల ఉపాధ్యాయులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న సమస్యల ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు అన్నారు. పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా కలెక్టరేట్ వద్ద ఈ నెల 17న నిర్వహించే నిరసన దీక్షలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పోడు పట్టాలివ్వాలి

అశ్వారావుపేటరూరల్: మండలంలోని వాగొడ్డుగూడేనికి చెందిన అర్హులైన తమకు పట్టా పుస్తకాలు ఇవ్వాలని శనివారం గ్రామ పంచాయతీ సర్పంచ్ సాధు జోత్స్నబాయికి పోడు సాగుదారులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పోడు సాగుదారులు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన సుమారు వంద మంది పోడు సాగుదారులు 200 ఎకరాల్లో సాగులో ఉన్నారని, కానీ పోడు పట్టాలు మంజూరు కాలేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి రీ సర్వే చేయాలని కోరారు. కాగా ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని సర్పంచ్ చెప్పారు.

బియ్యం వితరణ

మణుగూరురూరల్: మండల పరిధిలోని పగిడేరు గ్రామపంచాయతీలోని శాంతినగర్ గ్రామానికి చెందిన చిట్టిమల్ల కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా..పొంగులేటి శ్రీనన్న, పాయం యువసేన, వోల్వోడ్రైవర్ల ఆధ్వర్యంలో 50కేజీల బియ్యం నిత్యావసరాలను శనివారం వితరణగా అందజేశారు. పగిడేరు వోల్వోడ్రైవర్లు బూర్గుల సైదులు, వాగబోయిన ఈశ్వర్‌రావు, దామల్ల సురేష్, దామల్ల కాంతయ్య, రావుల బాబు, విజయ్, గనిబోయిన మధు, అశోద రవి, కొమరం సుమన్, కృష్ణ, సంజీవరావు, రామ్మూర్తి, రాజు, సునీల్, ముల్క నరేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

ములకలపల్లి: సొసైటీ మాజీ డైరెక్టర్ కోండ్రు సుందర్‌రావు కుటుంబాన్ని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పరామర్శించారు. సుందర్‌రావు తల్లి కోండ్రు లక్ష్మీభాయి అనారోగ్యంతో మరణించగా.. శనివారం బూరుగువాయి గుంపులో స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదే విధంగా రింగిరెడ్డిపల్లి గ్రామంలో మృతి చెందిన కారం శ్రీరాములు మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీటీసీ మెహరమణి, సర్పంచ్ సుధీర్, వెంకటేశ్వరరావు, రాము, దుర్గాప్రసాద్, సుధాకర్, సీతారాములు ఉన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 | భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 | ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్. దుర్గారాంప్రసాద్ -79979 58226 | టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

యస్.రవిబాబు - 99516 02914
కె. మధు - 97059 44416